


బక్క రవీందర్
ఎడిటర్
సెల్: 8501919707



తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT








సంపుటి: 1 సంచిక: 112 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ సోమవారం 2-12-2024 వెల: 5/రూ -




# ఏడుగురు మావోయిస్టుల మృతి

## ఘటనా స్థలంలో ఏగోలపు మల్లయ్య మృతదేహం


**ఆదివారం ఉదయం 6.15 గంటలు. అప్పటిదాకా పక్షుల కిలకిలారావాలు వినిపించిన ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక సమీప పొలకమ్మ వాగు అటవీ ప్రాంతంలో ఉన్నట్టుండి తుపాకులు గర్జించాయి. మావోయిస్టులు-గ్రేహౌండ్స్ బలగాల మధ్య భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది.**

వరంగల్/ఏటూరు నాగారం: ఈ ఘటనలో ఏడుగురు మావోయిస్టులు మరణించినట్లు ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ప్రకటించారు. మృతుల్లో తెలంగాణకు చెందిన ఒక మావోయిస్టు ఉండగా మిగతా ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని ఆయన తెలిపారు. ఎస్పీ కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నవంబర్ 21న రాత్రి ములుగు జిల్లా వాజేడులో ఉయికే రమేష్, ఉయికే అర్జున్‌లను ఇన్‌ఫార్మర్ల పేరిట మావోయిస్టులు హత్య చేశారు. ఈ నేపథ్యంలో గ్రౌహౌండ్స్ బలగాలు ములుగు జిల్లా అడవుల్లో కూంబింగ్ ముమ్మరం చేశాయి.

# సంక్రాంతి తర్వాత రైతు భరోసా..

## అసెంబ్లీలో చర్చించి విధివిధానాల ఖరారు.. మారీచులు చెప్పే అబద్ధాలను నమ్మొద్దు

- గత ప్రభుత్వం ఎగ్గొట్టిన 2023 వానాకాలం
- రైతుబంధు సాయాన్ని మేం చెల్లించాం
- 7,625 కోట్లను తొలి విడతగా అందించాం
- మేం వచ్చేనాటికి రూ.7లక్షల కోట్ల అప్పులు
- ఐనా.. రుణమాఫీ పథకాన్ని అమలు చేశాం
- నాలుగు విడతల్లో 20,616.89 కోట్ల మాఫీ
- బీఆర్ఎస్ చేసింది కేవలం రూ.3,331 కోట్లే
- సన్న ధాన్యానికి వచ్చే సీజన్‌లోనూ బోనస్
- కిషన్‌రెడ్డి.. హామీలపై ప్రత్యేకంగా చర్చిద్దాం
- మోదీ చేసిందీ.. మేం చేసిందీ తేలుద్దాం
- ఎన్నో విజయాలు సాధిస్తుంది: సీఎం రేవంత్



**అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసా పథకాన్ని అందించి తీరతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి సందేహాలు అవసరం లేదన్నారు. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో భరోసా సొమ్మును జమ చేస్తామని తెలిపారు. ఈ పథకం అమలుకు సంబంధించి విధివిధానాలను ఖరారు చేసేందుకు ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించామని గుర్తు చేశారు. ఉపసంఘం చేసే సూచనలపై ఈ నెలలో నిర్వహించే శాసనసభ సమావేశాల్లో చర్చించి, విదివిధానాలను ఖరారు చేస్తామన్నారు.**

హైదరాబాద్: సోనియాగాంధీ గ్యారెంటీగా చెబుతున్నానని, ఈ విషయంలో ఏ మారీచులు వచ్చి అబద్ధాలు చెప్పినా నమ్మవద్దని అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఎం మాట్లాడారు. రైతుభరోసా పథకంపై ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్షాలను మారీచులు, రాక్షసులతో పోల్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నవంబరు 28 నుంచి 30 వరకు నిర్వహించిన రైతు అవగాహన సదస్సుకు మంచి ఆదరణ వచ్చిందన్నారు.


2లో




# మహా సీఎం ఫడణవీస్?

## బీజేపీ సీనియర్ నేత వెల్లడి..

## మోదీ, షాలదే తుది నిర్ణయమన్న శిందే

## ముంబైలో నేడు మహాయుతి భేటీ


2లో




# బహిరంగ చర్చకు రండి..

## చార్జిషీట్ సంగతి తేలుస్తాం

## మీ పదేళ్ల పాలన.. మా ఏడాది పాలనపై చర్చించేందుకు వస్తారా?

## బీఆర్ఎస్, బీజేపీలు కవల పిల్లలని మరోమారు రుజువైంది: టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ ఫైర్


### త్వరలోనే


# కొత్త వక్ఫ్‌బోర్డు

## వక్ఫ్ ఆస్తులను రక్షించలేకపోయిన పాత బోర్డు

## అందుకే రద్దుచేశాం: రాష్ట్ర ప్రభుత్వం

అమరావతి: వారం, పది రోజుల్లో నూతన వక్ఫ్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు కూటమి ప్రభుత్వం తెలిపింది. ముందుగా అర్హులైన సభ్యులతో కొత్త బోర్డును ఏర్పాటు చేస్తామని, అనంతరం సమర్థుడైన వ్యక్తిని చైర్మన్‌గా సభ్యులు ఎన్నుకొంటారని పేర్కొంటూ





# కనీసం ముగ్గురిని కనండి

## జనాభా క్షీణిస్తే సమాజమే అంతరిస్తుంది!

## భాషలు, సంస్కృతి కూడా కనుమరుగవుతాయి

## ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ వ్యాఖ్యలు



2లో


# బిక్కీ ఉత్తమ సలహదారు 2024 అవార్డు కి ఎంపికైన లాస్య ఇన్ఫోటెక్ ఎండీ ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్

## టి-హబ్ లో ఎంపి శ్రీ ఈటెల రాజేందర్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం



# సంక్రాంతి తర్వాత రైతు భరోసా..



రైతుల ఆశీర్వాదం, సంపూర్ణ మద్దతుతో ఈ ప్రభుత్వం ఇంకా తొమిదేళ్లు ఎన్నో వియాలు సాధిస్తుందని తనకు సంపూర్ణ విశ్వాసం కలిగిందన్నారు.“తెలంగాణ ఏర్పడే నాటికి ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో, రూ.69 వేల కోట్ల అప్పులతో కేసీఆర్‌కు రాష్ట్రాన్ని అప్పగించింది. అలాంటి రాష్ట్రాన్ని 2023 డిసెంబరులో కాంగ్రెస్ మళ్లీ అధికారం చేపట్టే నాటికి రూ.7 లక్షల కోట్ల అప్పు, ప్రతినెలా వడ్డీలు, అసలు కలిపి రూ.6,500 కోట్లు చెల్లించాల్సిన పరిస్థితికి తీసుకువచ్చారు.” అని సీఎం రేవంత్ అన్నారు. ప్రజలపై అప్పుల భారం మోపలేదని, అద్భుతమైన పరిపాలనను అందిస్తున్నామని, రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చామని అప్పటి ప్రభుత్వం సందర్భం వచ్చినప్పుడల్లా దాడులు చేసిందని ఆరోపించారు. అందుకే తాము అధికారం చేపట్టిన తరువాత ఆస్తులు, అప్పులు, విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులపై వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించేందుకు శ్వేతపత్రం విడుదల చేశామని తెలిపారు. అప్పులను చూసి అ?ధైర్యపడకుండా.. ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తున్నామని చెప్పారు.

అన్ని పథకాలను తెచ్చింది కాంగ్రెస్సే..

రైతులకు హరిత విప్లవం, సాగునీరు, ఉచిత విద్యుత్, రాయితీతో ఎరువులు, పండిన పంటలకు సబ్సిడీ, ఆహార భద్రత చట్టం, పంటలకు మద్దతు ధర, ఉపాధి హామీ పథకం దాకా కాంగ్రెస్ పార్టీయే అమల్లోకి తెచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. రైతులు, రైతు కూలీలను దృష్టిలో పెట్టుకుని వాటికి చట్టబద్ధత కల్పించిందన్నారు. అయితే వీటివల్ల రైతుల జీవితాల్లో మార్పులు పూర్తిస్థాయిలో రాలేదని, గత పాలకుల నిర్లక్ష్యం, అకాల వర్షాలు, కరువు ఇందుకు కారణమని అన్నారు. అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం ఎగ్గొట్టిన 2023 వానాకాలం రైతుబంధు సాయాన్ని తాము అందజేశామని చెప్పారు. 2024 జనవరిలో ప్రారంభించి మార్చి వరకు రూ.7,625 కోట్లను మొదటి విడతగా అందించామన్నారు. ఆ తరువాత ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తామని రైతులకు మాట ఇచ్చామని, దాని ప్రకారం 25 రోజుల్లోనే రూ.2 లక్షల వరకు ఉన్న రుణాలను నాలుగు విడతల్లో కలిపి 25,35,964 మంది రైతు కుటుంబాలకు రూ.20,616.89 కోట్ల రుణమాఫీ చేశామని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏ రాష్ట్రంలోనూ ఎవరూ ఇప్పటివరకు ఇంత తక్కువ కాలంలో ఇంత పెద్దమొత్తంలో రుణమాఫీ చేయలేదని అన్నారు.

**బీఆర్ఎసకు అర్హత లేదు..**

రికార్డు స్థాయిలో తాము రుణమాఫీ చేసినా.. బీఆర్ఎస్ నాయకులు పదే పదే ఆరోపణలు చేస్తున్నారని రేవంత్ మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ ఏం చెప్పిందో ఓసారి గుర్తు చేసుకోవాలన్నారు. 2014లో రూ.లక్ష రుణమాఫీ హామీ ఇచ్చి.. నాలుగు విడతల్లో చేస్తామని చెప్పారని, వడ్డీ కూడా చెల్లిస్తామన్నారని గుర్తు చేశారు. మళ్లీ 2018లోనూ రూ.లక్ష రుణాన్ని ఒకేసారి మాఫీ చేస్తామని చెప్పి.. చేయలేదన్నారు. చివరకు 2023 ఎన్నికలు సమీపించే సమయానికి ఔటర్ రింగు రోడ్డును అమ్మి.. హడావిడిగా చేశారని, అది కూడా 21,35,557 మంది రైతులకు రూ.11,909.31 కోట్లను మాత్రమే మాఫీ చేశారని తెలిపారు. నాలుగున్నరేళ్ల తరువాత మాఫీ చేయడం ద్వారా రూ.లక్ష రుణం ఉన్నవారికి వడ్డీకే రూ.8,578.97 కోట్లు చెల్లించాల్సి వచ్చిందన్నారు. దీంతో వడ్డీలకు పోను రూ.3,331 కోట్లే అసలు కింద జమ అయిందన్నారు. కానీ, ఏడాది కూడా కాకముందే దాదాపు రూ.20,616 కోట్ల మేర రుణమాఫీ చేసిన తమను తప్పుబట్టాలని, రైతుల ముందు దోషిగా నిలబెట్టాలని ఉబలాటపడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు అన్నీ తెలుసునని, వారు అన్నింటినీ గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ సర్కారు హయాంలో పూర్తిస్థాయిలో మాఫీ చేయని రూ.లక్ష రుణాలు రైతులు రెన్యువల్ చేసుకున్నవేనని, ఈ విషయం తాము చేసిన రుణమాఫీలో తేలిందని తెలిపారు. అందుకే 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9 వరకు తీసుకున్న రుణాలను తాము చెల్లించామని చెప్పారు. రేషన్‌కార్డు లేకపోతే రుణమాఫీ జరగబోదనేది అవాస్తవమని, భూమి ఉండి, రుణం ఉండి అర్హులైన వారందరికీ మాఫీ అవుతుందని స్పష్టం చేశారు.

## బిక్కీ ఉత్తమ సలహాదారు 2024 అవార్డు కి ఎంపికైన లాస్య ఇన్ఫోటెక్ ఎండీ ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్




**హైదరాబాద్ బ్యూరో,డిసెంబర్ 1(డైలీ రిపోర్ట్):** హైదరాబాద్ లో ప్రసిద్ధి చెందిన మరియు ఉత్తమ సాఫ్ట్‌వేర్ శిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి కేంద్రం, లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్ ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్. బీ ఐ సి సి ఐ (బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) ద2024 సంవత్సరానికి గాను ఉత్తమ సలహాదారుగా ఎంపికయ్యారు. బీ ఐ సి సి ఐ- టి-హబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గౌరవనీయులైన ఎంపి ఈటెల రాజేందర్ ఈ అవార్డును అందజేశారు. బీ ఐ సి సి ఐ అత్యుత్తమ పనితీరు కనబరిచిన వ్యవస్థాపకులను గుర్తించి, వెనుకబడిన తరగతుల్లో వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి మరియు యువకులు, మహిళలు మరియు రాబోయే పారిశ్రామికవేత్తలకు మద్దతుగా వార్షిక అవార్డులను అందజేస్తోంది. ఈ వార్షిక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఎంపీ శ్రీ ఈటెల రాజేందర్ , గౌరవ ఎమ్మెల్సీ మధుసూధనాచారి , తెలంగాణ రాష్ట్ర మంత్రులు డాక్టర్ డి శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ గౌడ్ , రిటైర్డ్ ఐ ఎ ఎస్ అధికారులు. చిరంజీవులు . రహరి ఈ కార్యక్రమానికి విచ్చేశారు.

గత 9 సంవత్సరాలలో లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్ ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ భారతదేశం అంతటా 30,000 మందికి పైగా విద్యార్థులను మార్గదర్శకత్వం చేయడంలో మరియు రూపొందించడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషించారు మరియు భారతదేశం మరియు విదేశాలలో వివిధ పరిశ్రమలలో వారి ఉద్యోగాలను పొందడానికి అవసరమైన ఉపాధి నైపుణ్యాలను అందించడం జరిగింది. 2024 సంవత్సరానికి గాను బెస్ట్ మెంటర్ అవార్డుకు ఎంపిక చేసినందుకు బి ఐ సి సిఐ జ్యూరీకి మరియు కమిటీకి ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద ఇంక్యుబేషన్ సెంటర్ టి-హబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డులను అందించినందుకు ఈటెల రాజేందర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఏడుగురు మావోయిస్టుల మృతి



(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం ఉదయం చెల్పాక అడవుల్లో 10 నుంచి 12 మంది ఆలివ్‌గ్రీన్ దుస్తులు ధరించిన సాయుధ మావోయిస్టులు.. పోలీసు పార్టీలను గుర్తించి వెంటనే కాల్పులు మొదలెట్టారు. ఆయుధాలు వదిలి లొంగిపోవాలని హెచ్చరించినా వినకుండా కాల్పులు కొనసాగించారు. దీంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు జరిపిన కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. మిగతా వారు పారిపోగా ఘటన స్థలంలో రెండు ఏకే%-%47 రైఫిళ్లు, ఒక జీ%-%6, ఒక ఇన్సాస్, 303 రైఫిళ్లు, మందుగుండు సామగ్రి పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. మృతులను తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఇల్లందు, నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి కుర్సం మంగు అలియాస్ భద్రు, పాపన్న (35), దండకారణ్యం డివిజన్ కమిటీ సభ్యుడు, ఏటూరునాగారం%-%మహదేవపూర్ ఏరియా కమిటీ కార్యదర్శి ఏగోలపు మల్లయ్య అలియాస్ మధు, కోటి, కమలాకర్ (43), ఏరియా కమిటీ సభ్యులు ముస్సాకి దేవల్ అలియాస్ కరుణాకర్ (22), ముస్సాకి జమున (23), పార్టీ సభ్యులు జైసింగ్ (25), కిషోర్ (22), కామేష్ (23)గా పోలీసులు గుర్తించారు. ఏగోలపు మల్లయ్యది తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామం కాగా, మిగతా ఆరుగురు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో పాగా వేసేందుకు మావోయిస్టులు ప్రయత్నాలు చేసినప్పటికీ ఆటంకాలు ఎదురయ్యాయి. అయితే 2015 సెప్టెంబర్ 15న ములుగు జిల్లా వెంగళాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హనుమకొండ వడ్డేపల్లికి చెందిన ఎంటెక్ విద్యార్థి తంగళ్లపెల్లి శ్రుతి అలియాస్ మహిత, వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలం పెండ్యాలకు చెందిన మణికంటి విద్యాసాగర్‌రెడ్డి అలియాస్ సాగర్ మరణించారు. అప్పట్నుంచి సుమారు తొమ్మిదేళ్ల తర్వాత ఆదివారం భారీ ఎన్‌కౌంటర్ జరగడం కలకలం రేపుతోంది. మావోయిస్టు పార్టీ సాయుధ విభాగం పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) ఏర్పడి 24 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించాలని మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ రెండురోజుల క్రితమే పిలుపునిచ్చింది. ఈ మేరకు వారోత్సవాలకు సన్నద్ధమవుతున్న సమయంలో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుని ఏకంగా ఏడుగురు మావోయిస్టులు మృతి చెందడం ఆ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు.

**33 ఏళ్ల తర్వాత మళ్లీ వార్తలకెక్కిన చెల్పాక**

తాజా ఎన్‌కౌంటర్‌తో చెల్పాక పేరు 33 ఏళ్ల తర్వాత మళ్లీ వార్తలకెక్కింది. 1991 జూన్ 21న అప్పటి పీపుల్స్‌వార్, ఇప్పటి మావోయిస్టు పార్టీ నక్సలైట్లు భారీ మందుపాతర పేల్చారు. ఈ ఘటనలో ఏటూరునాగారం సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ కిషోర్‌కుమార్ సహా ఏడుగురు సీఆర్‌పీఎఫ్ పోలీసులు మరణించారు. రాజీవ్‌గాంధీ మరణానంతరం జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ రోజునే గ్రామ సమీపాన నక్సలైట్లు ఈ ఘటనకు పాల్పడ్డారు. చెల్పాక పోలింగ్ కేంద్రంలోని బ్యాలెట్ బాక్సుల్లో సిరా పోసి, పథకం ప్రకారం పోలీసులకు సమాచారం చేరవేసి రప్పించిన నక్సల్స్.. ఈ భారీ మందుపాతర పేల్చారు. అదే చెల్పాక సమీప అడవుల్లో తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందడం చర్చనీయాంశంగా మారింది. భారీ ఎన్‌కౌంటర్ పల్లెల్లో కలకలం రేపింది. ఇన్‌ఫార్మర్ల పేరిట వాజేడులో ఇద్దరి హత్య, ఆదివారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌తో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎన్‌కౌంటర్ తర్వాత కూడా పోలీసు బలగాల కూంబింగ్ కొనసాగుతూనే ఉంది. పీఎల్‌జీఏ వారోత్సవాలను భగ్నం చేసేందుకు గొత్తికోయ గూడాలు, అటవీ ప్రాంతాలు, మారుమూల గ్రామాల్లో జల్లెడ పడుతున్నారు.

## కనీసం ముగ్గురిని కనండి

(మొదటి పేజీ తరువాయి)

నాగపూర్: ప్రతి భారతీయ కుటుంబం కనీసం ముగ్గురేసి పిల్లలను కనాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ పిలుపిచ్చారు. జనసంఖ్య క్షీణిస్తే సమాజమే అంతరిస్తుందని హెచ్చరించారు. ఆయన ఆదివారమిక్కడ నాగపూర్‌లో నిర్వహించిన ‘కథాలే కుల్ సమ్మేళన్’లో ఆయన ప్రసంగించారు. ప్రస్తుత జనాభా విధానం పాతికేళ్లనాటిదని.. 1998లో లేదా 2002లో ఖరారు చేశారని.. జన సంఖ్య వృద్ధి రేటు 2.1కి తగ్గకూడదని అందులో స్పష్టం చేశారని గుర్తుచేశారు. ‘కుటుంబం సమాజంలో భాగం. ప్రతి కుటుంబం ఓ యూనిట్. జనాభా తగ్గుదల ఆందోళన కలిగించే అంశం. వృద్ధి రేటు 2.1కి తక్కువగా ఉంటే. సమాజం అంతరించిపోతుంది. ఆ పరిస్థితుల్లో దానినెవరూ నాశనం చేయనక్కర్లేదు. తనంత తానే నాశనమవుతుంది. భాషలూ కనుమరుగవుతాయి. సంస్కృతీ నశిస్తుంది. ప్రతి జంటా ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలను.. కనీసం ముగ్గురిని కనాలి.ఈ విషయాన్ని జనసంఖ్య శాస్త్రమే చెబుతోంది. సమాజం మనుగడ సాగించాలంటే పిల్లల సంఖ్య ముఖ్యం’ అని భాగవత్ పేర్కొన్నారు. జనాభా నియంత్రణ, మతపరమైన జనాభా.. ఈ రెండు అంశాలూ విస్మరించడానికి వీల్లేనివని చెప్పారు. గతంలో నాగపూర్‌లోనే జరిగిన దసరా ర్యాలీలో కూడా ఆయన జనాభా పెరుగుదల అవసరాన్ని నొక్కిచెప్పారు. ప్రతి కోణంలో ఆలోచించి అన్ని వర్గాలకు వర్తించేలా నూతన జనాభా విధానాన్ని రూపొందించాలని ఆ సందర్భంగా అన్నారు. వివిధ వర్గాల జనాభాలో అసమతుల్యం.. భౌగోళిక సరిహద్దులనూ ప్రభావితం చేస్తుందని తెలిపారు. ‘జనాభా అత్యధికంగా ఉంటే భారం ఎక్కువగా ఉంటుందన్నది నిజమే. కానీ జనాభాను సక్రమంగా వినియోగించుకుంటే అదో వనరుగా మారుతుంది. 50 ఏళ్ల తర్వాత మన దేశం ఎంత మందికి ఆహారం అందించగలుగుతుందనేది కూడా పరిగణనలోకి తీసుకోవాలి’ అని భాగవత్ అభిప్రాయపడ్డారు. మహిళను తల్లిగా పరిగణించడం మంచిదేనని.. అయితే వారిని ఇళ్లలో నాలుగు గోడలకే పరిమితం చేయడం మంచిది కాదని చెప్పారు.

## త్వరలోనే కొత్త వక్ఫ్‌బోర్డు

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. “గత ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటైన వక్ఫ్ బోర్డు, వక్ఫ్ ఆస్తులు పరిరక్షించడంలో పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శించింది. పాలనా కార్యకలాపాలను కూడా విస్మరించింది. పైగా న్యాయ వివాదాల్లో చిక్కుకుంది. దీనిపై దాఖలైన పెండిగ్ వ్యాజ్యాలలో హైకోర్టు సూచనల మేరకు చర్యలు తీసుకున్నాం. వక్ఫ్‌బోర్డును రద్దు చేశాం. గత ప్రభుత్వం తెచ్చిన జీవో నం.47కు ఉపసంహరించాం” అని ఆ ప్రకటనలో తెలిపింది.

**జీవో నం.47 ఉపసంహరణకు కారణాలివే...**

గత వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా విడుదల చేసిన జీవోల్లో జీవో నం.47 ఒకటి. ఈ జీవోకు వ్యతిరేకంగా కోర్టుల్లో 13 రిట్ పిటిషన్లు దాఖలయ్యాయి. ముస్లిం మైనారిటీల్లో ప్రధాన సమూహాలైన సున్నీలు, షియాలకు వక్ఫ్‌బోర్డులో ప్రాతినిధ్యం లేకుండాపోయింది. మాజీ ఎంపీలను బోర్డులో చేర్చుకోలేదు. జూనియర్ న్యాయవాదులను ఎంపిక చేయడం సీనియర్ న్యాయవాదులతో వివాదాలకు దారి తీసింది. వివిధ కోర్టుల్లో కేసుల కారణంగా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎన్నిక జరగలేదు. మార్చి 2003 నుంచి బోర్డు కార్యకలాపాలు స్తంభించాయి. వక్ఫ్‌బోర్డు దీర్ఘకాలికంగా పని చేయకపోవడం, దాని చట్టబద్ధతను ప్రశ్నిస్తూ రిట్ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జీవో నం.47ను రద్దుచేసింది. కూటమి ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు వ్యవస్థనే పూర్తిగా రద్దు చేసినట్టు కొన్ని సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అ?ధ్యక్షుడు ఫారూఖ్ షిబ్లీ తెలిపారు. సీఎం చంద్రబాబు, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్... మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వారికి అండగా ఉంటున్నారని పేర్కొన్నారు.

## మహా సీఎం ఫడణవీస్?

(మొదటి పేజీ తరువాయి)

ముంబై, డిసెంబరు1: మహారాష్ట్రకు కాబోయే ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీసేనని, ఒకటి రెండు రోజుల్లో లాంఛనంగా ఎన్నికవుతారని బీజేపీ సీనియర్ నేత ఒకరు వెల్లడించారు. మరోవైపు నేడు జరిగే మహాయుతి సమావేశంలో ఈ విషయంపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఈ సమావేశానికి బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్, శివసేన అధ్యక్షుడు, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్ హాజరవుతారు. మంత్రిత్వ శాఖల కేటాయింపులపై ముగ్గురు నేతలు చర్చిస్తారు. హోం, పట్టణాభివృద్ధి, పీడబ్ల్యూడీ, ఆర్థిక శాఖలతో పాటు అసెంబ్లీ స్పీకర్ పదవిపై మూడు పార్టీల మధ్య గట్టి పోటీ ఉండటంతో ఈ సమావేశానికి ప్రాధాన్యత అదిరింది. హోం, స్పీకర్ పదవి విషయంలో బీజేపీ పట్టు వదలడం లేదు. ఈ కారణం వల్లే కొత్త సీఎం ప్రకటన ఆలస్యం అవుతోందని సమాచారం. డిసెంబరు రెండులోగా దీనిపై తేల్చుకోవాలని, లేదంటే తామే నిర్ణయిస్తామని అమిత్ షా మహాయుతి కూటమి నేతలకు స్పష్టం చేసినట్లు తెలిసింది. దీంతో శాసనసభాపక్షను ఎన్నుకునేందుకు బీజేపీ ఎమ్మెల్యేలు నేడు లేదా రేపు సమావేశం కానున్నారు. దేవేంద్ర ఫడ్నవీసను బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఎన్నుకుంటారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. సొంతూరుకు వెళ్లిన శిందే తన మౌనాన్ని వీడారు. మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలదే తుది నిర్ణయమన్నారు. మహాయుతి కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని శిందే స్పష్టం చేశారు. తన ఆరోగ్యం మెరుగుపడిందని చెప్పారు. మహారాష్ట్రలో కొత్తగా ఏర్పడే మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ శిందే తనయుడు శ్రీకాంత్ శిందే డిప్యూటీ సీఎం రేసులో ఉన్నారని తెలుస్తోంది.

## బహిరంగ చర్చకు రండి..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: కాంగ్రెస్ ఏడాది పాలనపై చార్జిషీట్ అంటూ బీజేపీ చేస్తున్న హడావుడి చూస్తుంటే గురివింద సామెత గుర్తుకు వస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేశ్‌కుమార్‌గౌడ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన, కేంద్రంలో బీజేపీ పదేళ్ల పాలనపై ఆ పార్టీ నేతలు తమతో బహిరంగ చర్చకు వస్తే చార్జిషీట్ సంగతి తేలుస్తామని వ్యాఖ్యానించారు. తమతో చర్చకు వచ్చే సత్తా బీజేపీ నేతలకు ఉందా అని మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది కాలంలో తెలంగాణలో అమలవుతోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై తాము చర్చకు రెడీగా ఉన్నామని చెప్పారు.ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని, నల్లధనం తెచ్చి ప్రతి అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తామని, వంద రోజుల్లో అన్ని ధరలు తగ్గిస్తామని, డాలర్‌కు పోటీగా రూపాయి విలువ పెంచుతామని, నిత్యావసరాల ధరలు తగ్గిస్తామని, రూ.50కే లీటర్ పెట్రోల్ ఇస్తామని చెప్పిన బీజేపీ మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అప్రజాస్వామికంగా వ్యవహరించి ప్రభుత్వాలను కూల్చా రని, దేశ వ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన 411 మంది ఎమ్మెల్యేలను చేర్చు కున్న బీజేపీ నేతలు తమకు సుద్దులు చెబుతారా అని ప్రశ్నించారు. 45 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా దేశంలో నిరుద్యోగ తీవ్రత ఉందని గుర్తు చేశారు.2014, 2019, 2024 ఎన్నికల్లో బీజేపీ ఇచ్చిన మేనిఫెస్టోను తీసుకొని ఆ పార్టీ నేతలు వస్తే, తమ 2023 ఎన్నికల మేనిఫెస్టోను తీసుకొని తాము వస్తామని, ఏడాదిలో ఏం చేశామో తాము చెబుతామని, పదేళ్లలో ఏం చేశారో బీజేపీ నేతలు చెప్పాలని సవాల్ విసిరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటేనని మరోమారు రుజువైందని, సమయం వచ్చినప్పుడల్లా ఆ పార్టీలు ఏ టీం, బీ టీంలా వ్యవహరిస్తాయని ఎద్దేవా చేశారు.

**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** విద్య ఉపాధి హక్కుల కోసం, కోల్పోతున్న నీళ్లు నిధులు నియామకాల కోసం కొట్లాడితేచ్చ కున్న ప్రత్యేక తెలంగాణలో 10 సంవత్సరాలు బీఆర్ఎస్ పరిపాలనలో విద్యారంగం నిధులు లేక కుదేలు అయింది కేవలం కెసిఆర్ ప్రభుత్వ అట్టహాసాలకు ఆడంబరాలకు విద్యాభివృద్ధి జీవోలలో కాగితాలపై అక్షరాలుగా బడింది కార్పొరేటర్ స్థాయి విద్య పేద మధ్య తరగతి కుటుంబాలకు అందని ద్రాక్ష లాగా మిగిలిన సందర్భంలో లక్షలాదిమంది విద్యార్థులు,నిరుద్యోగులు, మేధావులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల విద్యా పరిరక్షణ ఆశయాలతో, వారి ఆకాంక్షలను నిలబెట్టడానికి విద్య ఉపాధి అవకాశాలు గగనమవుతున్న సందర్భంలో కత్తుల వంతెన మీద ముందుకు కదులుతూ దొర దురహంకారాన్ని చెల్లు చీటి రాస్తూ అశేష తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా ప్రజా తీర్పుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పరిచి సంక్షోభంలో ఉన్న విద్యారంగాన్ని సంక్షేమ పథంలో నడిపిస్తున్న సందర్భంగా మనిషిని మహెూన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే మహాత్మ జ్యోతిబాపూలే.

మాటలను శిరసా వహిస్తూ మనిషిని మనిషిగా సంస్కరించుకోవడానికి గుణాత్మకమైన, పరిణామాత్మకమైన, ఆచరణాత్మకైన మార్పు కేవలం విద్య ద్వారానే సాధ్యమవుతుంది అని నమ్మి సామాన్యుడికి అందకుండా వినిలాకాశంలో వ్యవహరిస్తున్న కార్పోరేట్ ప్రైవేటు సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా రంగంలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి అందరికీ అందుబాటులో విద్య కోసం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత బాధపడుతున్న బాలబాలికలను గుర్తించి కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా వారికి అందిస్తూ వారి జీవన ప్రమాణాలను పెంపొందిస్తున్న పరిస్థితులను, సంక్షేమ హాస్టల్లో రెసిడెన్షియల్ పాఠశాలలో విస్తృతంగా ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని తీసుకొని 30 ఆరోగ్య సూత్రాలను క్రమం తప్పకుండా ఉదయం ప్రార్ధనా సమయంలో వారికి బోధిస్తూ వారిలో గుణాత్మకమైన మార్పును, ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి, వ్యక్తిగత సురక్ష ను పెంచే విధంగా తీసుకువచ్చిన విధానం పలువురు మేధావులు అభినందిస్తున్న సంగతి మనకు తెలిసిందే

**విద్యారంగా రూపురేఖల్ని మార్చిన బడ్జెట్**

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో విద్యారంగ సంస్కరణల కోసం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క గారు అసెంబ్లీ సాక్షిగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో గత ప్రభుత్వాలు లాగా అంకెల గారడే లేకుండా విద్యారంగ మూలాలను గమనిస్తూ, కొఠారి కమిషన్ తో పాటు అనేక విద్యావేత్తల ప్రజా సంఘాల నాయకుల సూచనలతో విద్యావ్యవస్థ అభివృద్ధి కోసం 21,389 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించడమే కాకుండా ఎస్సీ ఎస్టీ గురుకుల విద్యాలయాల నిర్మాణాల కోసం 1250 కోట్లు, మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ విద్యాలయాల నిర్మాణం కోసం 1546 కోట్లు, పబ్లిక్ స్కూల్ లలో కనీస మౌలిక వసతులు కల్పన కోసం 506 కోట్లు, యూనివర్సిటీలలో సౌకర్యాల మెరుగుపరచడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాల కోసం మరో 500 కోట్లు కేటాయించి, 9 సంవత్సరాలలో పెరుగుదల లేకుండా నాణ్యమైన ఆహారానికి దూరమైన సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు 75% మేస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచి సంక్షేమ

**విద్యా కమిషన్ ఏర్పాటు**

పదేళ్ల కెసిఆర్ పాలనలో అస్తవ్యస్తమైన తెలంగాణ విద్యా వ్యవస్థకు దిశా నిర్దేశం చేసి విద్యారంగంలో సమూలమైన మార్పులు తీసుకువచ్చే విధంగా విద్యారంగాన్ని పారదర్శకంగా ఉంచడానికి, సాధికారత దిశగా ముందుకు తీసుకువెళ్లడానికి పల్లెల్లో అక్షర జ్ఞానాన్ని ఉన్నత శాస్త్ర సాంకేతిక, వైజ్ఞానిక రంగాలతో ముడివేసి విద్య ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు పెంచడానికి, శాస్త్ర సాంకేతికను వ్యవసాయ, పారిశ్రామిక, సేవల రంగంతో ముడివేసి నిష్ణాతులైన విద్యార్థులను తయారు చేయడానికి, దేశీయా అవసరాలకు, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణానికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడానికి మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరు మురళి, మరో ముగ్గురు విద్యావేత్తల తో కలిపి ఎన్నికల హామీ ప్రకారం విద్యా కమిషన్ ఏర్పాటు చేసి చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రజా ప్రభుత్వం తీసుకున్నది

అంతేకాకుండా దేశంలో పెరిగిపోతున్న మత, కుల, సామాజిక అంతరాలను తగ్గించడానికి మతసామరస్యత, సోదర భావం, సౌభ్రాతృత్వం అన్నింటికంటే ముఖ్యంగా దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడటానికి విద్యా నైపుణ్యాలు పెంచే విధంగా సామాజిక ఏకీకరణ చేస్తూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయాలు ప్రతి నియోజకవర్గానికి ఒకటి దాదాపు 25వేల మందికి సరిపడా మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ విధానాన్ని ప్రతి ఒక్కరూ అభినందించాల్సిన విషయమే

అంతేకాకుండా రాష్ట్రంలో ప్రతి జిల్లాకి ఒక మెడికల్ కాలేజీ, ఆ మెడికల్ కాలేజ్ కి అనుబంధంగా నర్సింగ్ కాలేజీలను, పారామెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తూ ఆరోగ్య

# రేవంత్ మార్కు పాలనలో పురోగమిస్తున్న విద్యారంగం

## సంక్షోభం నుండి సంస్కరణల వైపు తెలంగాణ విద్యారంగం



మాత్రమే ఉన్న ఆస్తుల కంటే అప్పులే ఎక్కువగ ఉన్న దృఢ సంకల్పాన్ని కూడగట్టుకుని ముందుకు వెళుతున్న రేవంత్ సర్కార్ విద్య రంగంలో నూతన అధ్యాయానికి తెరతీస్తూ విద్యారంగానికి జీవం పోస్తున్న విషయాన్ని మనందరం గమనిస్తూనే ఉన్నాం. రాష్ట్ర మంత్రివర్గంలో విద్యాశాఖ కు ప్రత్యేకంగా మంత్రి లేకపోయినా స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యాశాఖ బాధ్యతలు నిర్వర్తిస్తూ ఎక్కడ అవినీతి మరకలు లేకుండా అక్రమాలకు తావు లేకుండా విద్యా సంవత్సరం పూర్తి అయ్యేవరకు అన్ని రకాల పరీక్షలను సజావుగా సకాలంలో నడిపి ఎటువంటి లీకులు లేకుండా ఫలితాలు విడుదల చేసి ప్రజా ప్రభుత్వంలో విద్యారంగానికి సంపూర్ణ న్యాయం చేశారు . నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేనాటికి ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు వాటి నిర్వహణకు సిబ్బంది లేకపోవడం, ప్రభుత్వ పాఠశాలలు అంధకారంలో ఉండడం చూసి అన్ని ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందించి ప్రభుత్వ బడుల్లో చదివే పిల్లలను చీకటి నుండి వెలుగులోకి తీసుకువచ్చి, అరకొరగా ఉన్న భవనాల స్థానంలో అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా, మన ఊరు మన బడి కార్యక్రమంలో పెండింగ్ లో ఉన్న భవన నిర్మాణాలను పూర్తి చేసి అదనంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేసి వాటి నిర్వహణకు స్కావెంజర్లను ఇచ్చి విద్యార్థి విద్యార్థినీలకు ఉపాధ్యాయులకు దైహిక బాధలను తీర్చి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి పాఠశాల వాతావరణ విద్యా బోధనకు అనుకూలంగా మార్చి మరింత ఉత్సాహవంతంగా విద్య నేర్చుకోవడానికి మార్గం సుగుమం చేసి క్రమం తప్పకుండా విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (%=దీూఖ%) ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పోషకాహార లోపం, రక్తహీనత, గ్రహణ మొర్రి, అనేక దీర్ఘకాలిక రోగాలతో

హాస్టల్ లో పరిస్థితులు మార్చి గత ప్రభుత్వాని కంటే పారదర్శకంగా పాలన అమలు చేస్తున్న సంగతి మనం చూస్తున్నాం గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యంగా అనేక గందరగోళాలు సృష్టించి పాఠశాల విద్యాశాఖలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలను పూర్తి పారదర్శకంగా చేపట్టి విద్యార్థులకు విద్యా సంవత్సరానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వం స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పింది, ప్రజా ప్రభుత్వం దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూనే, ఆరు నెలల లోపల ఉపాధ్యాయ అర్హత పరీక్ష, డీఎస్సీ నిర్వహించి జాబ్ క్యాలెండర్ను అమలు చేసి 11 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి రేషనలై జేషన్ లేకుండా, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖమంత్రి సీతక్క చొరవతో అడవిలో కంటైనర్ పాఠశాల ఏర్పాటుచేసి పాఠశాల విద్యా వ్యవస్థను కాపాడి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుతామన్న భరోసా నింపింది ఇది రేవంత్ రెడ్డి పాలనకు నిదర్శనంగా నిలిచింది జాబ్ క్యాలెండర్ లో భాగంగా పదవి విరమణ పొందిన ఉపాధ్యాయ ఖాళీలతో పాటు గతంలో పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి మళ్లీ పరీక్షకు షెడ్యూలు ఇచ్చి వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాల విద్యా వ్యవస్థను కార్పొరేట్ ప్రైవేటుకు దీటుగా నిర్వహిస్తామని ప్రజలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని మరొక్కసారి గుర్తు చేసుకుందాం

తెలంగాణ వైపు తెలంగాణను తీసుకు వెళ్తున్న సందర్భమే కాకుండా ఉన్నత చదువులు పూర్తి చేసి ప్రభుత్వ ప్రైవేటు స్వయం ఉపాధి కోసం ఎదురుచూస్తున్న విద్యార్థి నిరుద్యోగులలో శాస్త్ర సాంకేతిక సామర్థ్యాలను నైపుణ్యాలను పెంచడానికి, ఉత్తమ శిక్షణను అందించి నిష్ణాతులైన అనుభవజ్ఞులైన ఉద్యోగులను తయారుచేయడానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి విద్య ఉపాధి అవకాశాల కోసం రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సబాబుగా జరగాలని, స్కిల్ యూనివర్సిటీ ద్వారా శిక్షణ పొంది బయటకు వచ్చినవారు బంగారు తెలంగాణ నిర్మాణానికి పూనుకోవడం ఇది ఉన్నత విద్యాశాఖ లక్ష్యాలను చేరుకోవడమే అవుతుంది

రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర మంత్రివర్గం ఆలోచనలతో విద్యాశాఖలో సమూలమైన గుణాత్మక, పరిణామాత్మక, మార్పును ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ఆచరణాత్మక అభివృద్ధిని తీసుకువచ్చి తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుకు భరోసానిస్తూ ప్రజాపాలన కొనసాగిస్తున్న ఈ ప్రజా ప్రభుత్వం విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, విద్యా పరిరక్షణకు నడుంగట్టిన సంఘాల ఆలోచనలతో ముందుకు వెళ్లి మానవ అవసరాలు తీర్చే విధంగా, కామన్ స్కూల్ విద్యా విధానాన్ని తెలంగాణలో అమలు చేసే విధంగా ప్రజా ప్రభుత్వానికి సూచనలు చేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి సర్కారు ప్రజా పాలన దశాబ్ద కాలం పాటు ఉండి తెలంగాణ ముఖ చిత్రాన్ని దేశానికే తలమానికంగా నిలిచే విధంగా విద్యారంగాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే విధంగా కృషి చేయాలని ప్రజా ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రజా పాలన విజయోత్సవాలు విజయవంతమై ప్రగతి పతం... సకల జన హితం.. మన ప్రజా ప్రభుత్వం ముందుకు సాగాలని ఆశిద్దాం

**వ్యాసకర్త : పసుల చంటి**

**అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, విద్యా పరిరక్షణ కమిటీ ఆదిలాబాద్ జిల్లా మాజీ కో కన్వీనర్**

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు పాత్ర కీలకం





**అమీన్‌పూర్: డిసెంబర్ 1 (డైలీ రిపోర్ట్ ):** న్యూ మారుతీ నగర్ ప్రసన్న ప్లాజా అపార్ట్మెంట్, కాలనీ నందు శనివారం నాడు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమీన్పూర్ ఎస్ఐ సోమేశ్వరి పాల్గొని కెమెరాలను ప్రారంభించారు. అపార్ట్మెంట్ గాను 6 కాలనీ ముఖ్య కూడలి కవర్ అయ్యేలా రెండు సీసీ కెమెరాలలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఐ సోమేశ్వరి మాట్లాడుతూ కెమెరాలను పెట్టడమే కాదు వాటి పర్యవేక్షణ చాల ముఖ్యమని అలాగే చుట్టూ పక్కన విషయాలపై ఎప్పటికప్పుడు అందరూ అప్రమత్తంగా ఉండాలని అనుమానస్పద వ్యక్తులు, అలాగే అసాంఘిక కార్యకలాపాలు జరిగే విషయాలు ఏమైనా తారసపడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యమంలో



అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ వంశీప్రియా రెడ్డి, జనరల్ సెకరటరీ కోటేశ్వరావు, కాలనీ ముఖ్యలు లక్ష్మీకాంత్ రెడ్డి మరియు మహిళలు హాజరు అయ్యారు.

# స్థానిక భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు కల్పించాలి

**కంది , డైలీ రిపోర్ట్ డిసెంబర్ 1:** ఐఐటి ఉద్యోగాల పోరాట సమితి జాయింట్ యాక్షన్ కమిటీ కంది. అధ్యక్షునిగా కలివేముల ఆనందరావు, ఉపాధ్యక్షుడుగా,సిహెచ్ బాలకృష్ణ, జి సురేష్, జనరల్ సెక్రెటరీ ఏ ప్రవీణ్ కుమార్, ఎం శ్రీకాంత్, తదితరులు అందరు కమిటీలో ఉన్నారు. ఐఐటీలో కంది, చిన్నాపూర్, మామిడిపల్లి,పసలవాది గ్రామాల నుండి భూములు తీసుకున్నారు. సంవత్సరం 2009 -10 సంవత్సరం ప్రారంభమైనప్పటి నుండి, ఇప్పటివరకు కంది గ్రామస్తులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలలో అవకాశాలు కల్పించడం లేదు, ఐఐటిలో చాలా రోజుల నుంచి కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఒరిస్సా,ఛత్తీస్గఢ్,బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వాళ్లను ఉద్యోగాలు తీసుకుంటున్నారు. ఐఐటి అడ్మినిస్ట్రేషన్ కంది స్థానిక భూములు కోల్పోయిన వాళ్లను కంది గ్రామస్తులైన లోకల్ వాళ్ళకి ఉద్యోగ



అవకాశాలు కల్పించడం లేదు. కావున కంది గ్రామ నిరుద్యోగ యువకులను ఐఐటిలో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని మా యొక్క పోరాటం. ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఐఐటి అడ్మినిస్ట్రేషన్ కు మా యొక్క విన్నపం చేస్తున్నాము.






# సమీకృత హాస్టల్ విద్యార్థి వ్యవసాయ బావిలో పడి మృతి

**వ్యవసాయ పనుల నిమిత్తం విద్యార్థులను బయటికి తీసుకెళ్లిన ట్యూషన్ వాలంటీర్ బత్తిని వీరబాబు**

**చింతాలపాలెం మండలం నక్కగూడెం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తింపు.**

**పరారీలో ట్యూషన్ మాస్టర్ బత్తిని వీరబాబు.**



**అనంతగిరి,డిసెంబర్1,(డైలీ రిపోర్టు):** మండలంలోని శాంతినగర్ గ్రామంలో ఉన్నటువంటి సమీకృత బాలుర వసతి గృహం చెందిన విద్యార్థి వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన సంఘటన జరిగింది. తోటి విద్యార్థుల తెలిపిన వివరాల ప్రకారం హాస్టల్లో ట్యూషన్ మాస్టర్ గా పనిచేస్తున్న శాంతినగర్ గ్రామానికి చెందిన బత్తిని వీరబాబు అను వ్యక్తి వ్యవసాయ పనుల నిమిత్తం తనతో పాటుగా తన వ్యవసాయ పొలం వద్దకు తీసుకువెళ్లి చెట్లను నరికించి అనంతరం వ్యవసాయ బావి లో ముందుగా ఈత కొడుతున్న వీరబాబు ఆ పిల్లవాడిని నేనున్నానులే నువ్వు దూకు అనగానే ఆ పిల్లవాడు దూకడంతో ఎంతసేపటికి కూడా పైకి తేలక పోవడంతో అక్కడనుండి వీరబాబు పరారీ అయినట్లు తెలిపారు ఇట్టి సంఘటన వద్దకు పోలీసు వారు హుటాహుటిన చేరుకొని రిస్క్యూటిమ్ ద్వారా తిరుమలేష్ మృతదేహాన్ని బయటకి తీశారు అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు మృతదేహాన్ని తరలించారు.

# వెనుకబడిన వర్గాలకు న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం..

## బీసీ కులగణనతో బీసీ వర్గాలకు రాజకీయ అవకాశాలు..




**మత్స్యకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ కట్టుబడి ఉన్నారు..**

**స్థానిక ఎన్నికల్లో బీసీల మద్దతు కాంగ్రెస్ పార్టీకే..**

**నీలం మధు ముదిరాజ్..**

**కొనరావుపేటలో ఆత్మీయ సత్కారం..**

**ముఖ్య అతిథులుగా హాజరైన ఆది శ్రీనివాస్, నీలం మధు ముదిరాజ్..**

**భారీగా హాజరైన మత్స్యకారుల కుటుంబాలు..**

**తెలంగాణ ఉద్యమకారుడు పోలీస్ కిష్టయ్యకు ఘన నివాళి..**

**పటాన్ చెరువు డిసెంబర్ 1(డైలీ రిపోర్ట్):** వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్ని వర్గాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో న్యాయం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం వేములవాడ నియోజకవర్గం లోని కోనరావుపేట మండల కేంద్రం బస్టాండ్ ఆవరణలో మండల మత్స్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సత్కార కార్యక్రమానికి ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారితో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిరువురికి ఘన స్వాగతం పలికి సత్కరించారు..అంతకుముందు వేదికపై తెలంగాణ ఉద్యమకారుడు పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో నిర్లక్ష్యం చేయబడ్డ వెనుకబడిన తరగతులైన బీసీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో బీసీ కులగణన ద్వారా జనాభా ప్రతిపాదికన రాజకీయ అవకాశాలు కల్పించే దిశగా నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. బీసీ కులగణన పూర్తయితే బీసీలలో అగ్ర స్థానంలో ఉన్న కులాలన్నీ రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బీసీ బిడ్డల రాజకీయ అభ్యున్నతి కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మనమంతా మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని పార్టీలు ముదిరాజులను నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గౌరవించింది అన్నారు, ముదిరాజ్ ల సమస్యలను ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని త్వరలో వాటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మత్స్యకారుల సంక్షేమానికై మత్స్య శాఖ నుంచి నిధుల కేటాయింపుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. మన జాతికి మన బిడ్డలకు గుర్తింపునిచ్చి గౌరవించిన కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మనమంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి మన ఆత్మగౌరవాన్ని నిలుపుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు కీసర శ్రీనివాస్, కాంగ్రెస్ కోనరావుపేట్ మండల్ ప్రెసిడెంట్ ఫిరోజ్ పాషా, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కిచ్చులా ఎల్లయ్య, ఫిషరీస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, దేవరాజు, స్వామి,సురేష్ కుమార్, మత్స్య శాఖ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## మండల కేంద్రం గుమ్మడిదలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రం ఉచిత ప్రదర్శన

**ముఖ్య అతిథిగా:**రాష్ట్ర యువత అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు రేపు ఉదయం 10:30 నిమిషాలకు విచ్చేస్తున్నారు.తెలంగాణ ఉద్యమమే శ్వాసగా ప్రత్యేక రాష్ట్రం సాధించడమే లక్ష్యంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఉద్యమకారుడు మొట్టమొదటి తెలంగాణ ముఖ్యమంత్రి.. రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించిన మహానీయుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన సంక్షేమ పాలన ఉద్యమ పోరాటం.. స్ఫూర్తిగా ఇటీవలే విడుదలైన కెసిఆర్ చిత్రాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గుమ్మడిదల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర సినిమా థియేటర్లో రేపు అనగా డిసెంబర్ 2వ తారీకు సోమవారం నుండి.. బుధవారం 4వ తారీకు వరకు ఉచిత ప్రదర్శన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యువత అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుగారు ముఖ్యఅతిథిగా చేస్తున్నారు..కావున పార్టీ నాయకులు కార్యకర్తలు.. ప్రజలు కెసిఆర్ అభిమానులు ఈ చిత్రాన్ని వీక్షించవలసిందిగా కోరుతున్నాము.

**షో సమయాలు**

11 AM మార్నింగ్ షో 2 PM మ్యాట్నీ షో 6 PM ఫస్ట్ షో 9PM సెకండ

నాయికోటి రాజేష్ (BRS మండల అధ్యక్షులు జిన్నారం) .

## అన్య మతస్తులు నిర్వహిస్తున్న చర్చిని తొలగించాలంటు సానుకూలంగా బిజేపి నాయకుల నిరసనలు




**పటాన్చెరు ,డిసెంబర్ 1 (డైలీ రిపోర్ట్):** అమీన్పూర్ మండలం పటేల్ గూడా పరిధిలోగల బిహెచ్ఎల్ మెట్రో కాలనీలో అన్య మత్తస్తులు నిర్వహిస్తున్న చర్చి ని తొలగించాలని ఆదివారం నాడు హిందూ బంధువుల ఆధ్వర్యంలో సానుకూలంగా నిరసనలు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేస్తూ తను మాట్లాడుతూ గత కొంతకాలంగా ఇండ్ల మధ్య జరుగుతున్న అన్యమత ప్రచారం, మత మార్పిడుల ను ఆపాలని కలసికట్టుగా పోరాటం చేస్తున్నాం. పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అని మహానుభావులు అన్నట్టుగానే ఈరోజు మనకు ఫలితం కనిపించి%శీ%ది. ఇలాగే ప్రతి చోట అణచివేయ బడుతున్న హిందూ సోదరులు, వారి హక్కులకోసం ఇలాగే కలసి కట్టుగా పోరాటం చేయవలసిన తరుణ%శీ% ఆసన్నమైంది. అందరినీ అన్నిమతాలను గౌరవిస్తూనే..మనహక్కులను కాలరాస్తున్న చోట ఇలాగే పోరాటం చేద్దాం. ప్రజాస్వామ్యం లో అందరూ సమానులే.కానీ ఒకరి మనోభావాలను మరొకరు ఇబ్బందిపెట్టే పరిస్థితులు కల్పిస్తే ధీటుగా సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. అలాగే ప్రజాస్వామ్యయుతంగా పోరాటం చేస్తూ మన దేవాలయాలను,రక్షించుకుందాం. మన సంస్కృతిని సంప్రదాయాల జోలికివస్తే ఖబడ్దార్ అని హెచ్చరిక చేస్తూ, మరింత ఐకమత్యంతో హిందూభందువులు ముందుకు రావాలని పిలుపునిస్తు ఉన్నాం. గత వారం నుండి నిరసనలు సానుకూలంగా తెలిపేయడంతో ఇక్కడ చర్చిని వారి యొక్క ప్రార్థనలను అడ్డుకోగలిగం కావున చర్చి పెద్దలు కూడా మా యొక్క నిరసన అర్థం చేసుకొని చర్చిని ఇక్కడ నిర్వహించకపోవడానికి వారికి కూడా మేము ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ యొక్క కార్యక్రమంలో హిందూ బంధువులు బిజెపి నాయకులు బిహెచ్ఎల్ మెట్రో ప్రజలు వివిధ కాలనీల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. మీ ఈర్ల రాజు ముదిరాజ్ అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు.

# బోధనేతర అంశాల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలి

## తపస్ రాష్ట్ర కార్యదర్శి సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దుభాషి భాస్కర్





**సంగారెడ్డి బ్యూరో డిసెంబర్ 1(డైలీ రిపోర్ట్):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశం జిల్లా కార్యాలయం మాధవ సదన్ లో ఆదివారం నాడు జిల్లా అధ్యక్షులు దత్తాత్రి అధ్యక్షతన జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన జిల్లా ఇంచార్జ్ దుబాషి భాస్కర్ హాజరై మాట్లాడుతూ.రాష్ట్రం లో ఉపాధ్యాయులను బోధనేతర పనులకు వినియోగిస్తూ బాధ్యులను చేస్తూ భయభ్రాంతులకు గురి చేయడం తగదని అన్నారు.సమావేశానికి హాజరైన ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సహా కార్యవహా నర్సిములు మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో ఉపాధ్యాయ వృత్తి గొప్పదని తపస్ కార్యకర్త అందరికి ఆదర్శ0గా ఉండాలని అన్నారు.రాష్ట్ర సహా కోశాధికారి భాస్కర్ దేశ్ మాట్లాడుతూ డిసెంబర్ నెల 17 న హైదరాబాద్ లో జరిగే ధర్మాగ్రహ దీక్ష లో జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు.సమావేశం లో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దత్తాత్రి,ఆడివప్ప రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బస్వరాజ్,నర్సింహా రెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు గోపాల్ జిల్లా కోశాధికారి రమేష్,జిల్లా సంఘటన కార్యదర్శి మల్లికార్జున్,జిల్లా ఉపాధ్యక్షులు వినయ్,విజయకుమార్,చంద్రశేఖర్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707